శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## పార్టీలో చేరినవారికి సముచిత స్థానం



**నెల్లూరు ఆగస్టు 6, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీలో చేరిన వారికి సముచిత స్ధానం కల్పించడమే కాకుండా తగిన గౌరవం ఇస్తామని నెల్లూరు రూరల్ నియోజకవర్గ, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం 24వ డివిజను పరిధిలోని కల్లూరు పల్లికి చెందిన వడ్లపూరి సుమన్ మిత్ర బృందం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ప్రజలందరికి మనవి చేస్తున్నా వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ టీడీపీకి ఓటు వేసి చంద్రబాబునాయుడుని సీఎంగా చేసుకోవాలన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి, సంక్షేమం రెండు జరుగుతాయని అనడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదన్నారు.

## డయల్ యువర్ కమీషనర్‌ను సద్వినియోగం చేసుకోండి



**నెల్లూరు కార్పొరేషన్, ఆగష్టు 6,ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కార వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కమీషనర్ వికాస్ మర్మత్ ఆకాంక్షించారు. సోమవారం నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం ఏపీజే అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో జరిగే స్పందన వేదికలో ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం డయల్ యువర్ కమీషనర్ కార్యక్రమంలో భాగంగా ఉదయం 9.30 నుంచి 10.30వరకు 0861-2355678 నెంబరుకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. అలాగే కార్యాలయంలోని కమీషనర్‌ను నేరుగా కలిసి సమస్యలను ఫిర్యాదు చేయవచ్చన్నారు. అందుకున్న సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కారం అందించేందుకు అన్ని విభాగాలను సమన్వయం చేసుకొని కృషి చేస్తామని కమీషనర్ తెలిపారు.

## ముగిసిన జిల్లా సిపిఐ శిక్షణా తరగతులు



**ఆత్మకూరు, ఆగస్ట్6ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోని శ్రీధర్‌గార్డెన్స్‌లో శుక్రవారం నుండి ప్రారంభమైన జిల్లా సిపిఐ శిక్షణా తరగతులు ఆదివారంతో ముగిశాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర, జిల్లాల సిపిఐ నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయక కర్యాదర్శి జెవివి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ దేశంలో నే మన రాష్ట్రం రైతుల ఆత్మహత్యల్లో 3వ స్థానంలో ఉందని రైతులకు ఎలాంటి న్యాయం జరగకుండానే కేంద్రంలో దగ్గెపై కూర్చొని ఉన్న బిజెపి సర్కార్ 2024 ఎన్నికల్లో ఎక్కడ ఓడిపోతామోననే భయంతో ఒక పక్క మణిపూర్ గిరిజన ఆడపసి మొగ్గలను నగ్నంగా తిప్పుతూ వారి ప్రాణాలు తీస్తూఆ మంటలు ఆరకముందే హర్యానాలో మతాల్లో అగ్గిచిచ్చుపెట్టి ఎక్కడ చూసినా మత ద్వేఆషాల ప్రసంగాలు ఇస్తూ రెచ్చగొట్టే ర్యాలీ చేస్తూ దేశాన్ని సర్వనాశనం చేస్తుందన్నారు. ఇలాంటి పార్టీలను త్వరగా గద్దె దింపాలన్నారు. ఈనెల 7న ఛలో విజయవాడ రైతుల ధర్నాను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , జిఆల్ల ఇన్‌చార్జ్ జై.జగదీష్, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సిపిఐ ఆత్మకూరు నియోజకవర్గ కార్యదర్శి యామల మధు, మండలాల ప్రాంతాల వారీగా సిపిఐ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆగివున్న కారును ఢీకొన్న లారీ...నలుగురికి తీవ్ర గాయాలు



**బిట్రగుంట, ఆగస్టు 6 ప్రభాతవార్త** బోగోలు మండలం కప్పరాళ్ళతిప్ప జాతీయ రహదారిపై బైపాస్‌లో ఆదివారం ఆగివున్న కారును వెనుక వైపు నుండి లారీ ఢీకొనడంతో నలుగురు తీవ్రంగా గాయపడిన సంఘటన జరిగింది. బిట్రగుంట పోలీసుల కథనం మేరకు పశ్చిమబెంగాల్ నుండి బెంగుళూరుకు అట్టల కంపెనీలో కూలీలుగా పనిచేస్తున్న ఏడు మంది కారులో ప్రయాణిస్తుండగా కప్పరాళ్ళతిప్ప బైపాస్ వంతెనకు చేరుకోగానే కారు టైరుకు పంక్చరైంది. ఈ కారులో పశ్చిమబెంగాల్ బైది గజ్జ గ్రామానికి చెందిన నాబో బిశ్వాస్, దినేష్‌మందల్, ఆకాష్ మందల్, జాకీబస్వాస్, రాజు మందల్, బాపన్‌మందల్, రోహిత్ మందల్‌లు ప్రయాణిస్తున్నారు. కారుటైరు పంక్చరైన ప్రాంతంలో నాబో బిశ్వాస్, దినేష్ మందల్, ఆకాష్ మందల్,జాకీబస్వాస్ నిలిచి వుండగా కావలి నుండి నెల్లూరు వెళ్తున్న లారీ కారు ఢీకొనింది. ఈ ఘటనలో నిలిచి వున్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలాన్ని కావలి రూరల్ సిఐ రాజేష్ సందర్శించి క్షతగాత్రుల్ని వైద్యం కోసం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు.

## సేవ చేయడంలో యువత ముందుకు రావాలి



**కావలి, ఆగస్టు 6 ప్రభాతవార్త** సేవ చేయడంలో యువత ముందుకు రావాలని కావలి డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. కావలి వైకుంఠపురం మున్సిపల్ స్కూలులో అద్వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అద్వి ఫౌండేషన్ చేస్తున్న సేవలు ఎంతైనా ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అద్వి ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెజవాడ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ స్నేహితుల దినోత్సవం సందర్భంగా మెగా ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించామన్నారు. ఈ శిబిరంలో పాల్గొన్న డాక్టర్ రేవంత్, డాక్టర్ రమ్య, డాక్టర్ భారతి, డాక్టర్ దినకరన్, మోహన్లను ఆయన అభినందించారు. 150 మందికి పైగా ప్రజలకు వైద్యం అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్, అద్వి ఫౌండేషన్ సభ్యులు యోగానందా, బాబీ, విజయ్, అడ్వకేట్ అభిసాగర్, లోకేష్, సుబ్బయ్య, ప్రవలిక, మనోజ్, చరణ్, శ్రీకాంత్, సాయి, శ్రీను, రఘు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెన్నానదిలో యువకుడు గల్లంతు



**సంగం ఆగష్టు 6 ప్రభాతవార్త** సంగం మండలం కోలగట్ల వద్ద పెన్నానదిలో యువకుడు గల్లంతు కాగా ఎస్ఐ నాగార్జునరెడ్డి యువకుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కోలగట్ల గ్రామంలోని నాగ వరపమ్మ ఆలయ సన్నిధిలో మనోజ్‌కుమార్ అనే విద్యార్ధి గల్లంతు అయ్యాడు. పోలీసులు, గజ ఈతగాళ్ళ ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.

# 2024లో సర్వేపల్లిలో బంపర్ మెజారిటీకి కృషి చేయండి



**ముత్తుకూరు, ఆగస్టు6, ప్రభాతవార్త** 2024లో జరిగే ఎన్నికల్లో బంపర్ మెజారిటీతో నన్ను గెలిపించేందుకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం ముత్తుకూరు బస్టాండ్ కూడలి వద్ద బహిరంగ సభలో మాట్లాడుతూ పెద్ద ఎత్తున టిడిపి నుంచి కార్యకర్తలు, వైసీపీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం గెలుపుతో పాటు నాపై పోటీ చేసే వ్యక్తికి డిపాజిట్ కూడా వచ్చే విధంగా కాకుండా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కూడా రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో రెండోసారి ముఖ్యమంత్రి అయ్యే విధంగా కృషి చేయాలని రాష్ట్రంలోని వైసీపీ నాయకులను, కార్యకర్తలను ఆయన కోరారు. సర్వేపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకుని వెళ్తుంటే టిడిపి నేతలు ఓర్చుకోలేక మాపై బురద చల్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి వల్గర్‌గా మాట్లాడటం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఆంధ్రరాష్ట్ర ప్రజలు వైసీపీ పాలనకు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు అండదండలు, ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయన నియోజకవర్గ ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీపీ గండవరపు సుగుణ, ఎమ్.రవికుమార్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, తేజారెడ్డి, పంటపాలెం సర్పంచ్ ఆలపాక సీనయ్య, మారు సుధాకర్‌రెడ్డి, సుబ్బరామిరెడ్డి, అగ్ని తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్‌అజీజ్‌ని పరామర్శించిన చంద్రబాబునాయుడు



**నెల్లూరు ఆగస్టు 6, ప్రభాతవార్త-వైద్యం** ఇటీవల కాలంలో కిడ్నీకి చికిత్స చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్‌ను టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆదివారం హరనాథపురంలోని అజీజ్ నివాసంలో ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగితెలుసుకున్నారు. త్వరితగతిన కోలుకుని తిరిగి ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టాలని ఆకాంక్షించారు. అబ్దుల్‌అజీజ్ కుటుంబసభ్యులతో సుమారు అరగంటపాటు చంద్రబాబు చర్చించారు. వారి బాగోగులు తెలుసుకున్నారు. అజీజ్‌కు రాజకీయంగా ఏ మాత్రం గౌరవం తగ్గదని కుటుంబ సభ్యులకు ఆయన హామీ ఇచ్చారు. అబ్దుల్‌అజీజ్ చంద్రబాబునాయుడుకి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని అందచేసి సన్మానించారు. చంద్రబాబుతో పాటు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణ, బీదరవిచంద్ర, కోటంరెడ్డిశ్రీధర్‌రెడ్డి, పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తాళ్లపాక అనూరాధ, దొడ్డపనేని రాజానాయుడు పాల్గొన్నారు.

# ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దారుణ హత్య







**బిట్రగుంట, ఆగస్టు 6 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంట గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దారుణ హత్యకు గురైన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఒకే కుటుంబానికి చెందిన మౌనిక(30), శాంతమ్మ (75), కృష్టయ్య (60)లు దారుణ హత్యకు గురైనట్లు పోలీసులు గుర్తించారు. ఈ హత్యలు కుటుంబ కల హాల కారణంతోనే జరిగి వుంటాయని స్థానికులు చెబుతున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలావున్నాయి. కొండబిట్రగుంట గ్రామంలో వుంటున్న మందాటి మాల్యాద్రి పెద్దకుమారుడు మందాటి మధు రైల్వే ఉద్యోగి. ఇటీవల అనారోగ్య కారణాలతో ఆయన మృతి చెందాడు. మృతుడి ఉత్త రక్రియలు మరో నాలుగు రోజుల్లో జరగాల్సి వుంది. ఆఉత్తరక్రియల్లో పాల్గొనేందుకు భార్య మౌనిక, ఆమె తండ్రి కృష్ణయ్య, ఆమె అమ్మమ్మ శాంతమ్మలు కొండబిట్రగుంటలోని మందాటి మా ల్యాద్రి ఇంటికి వచ్చారు. ఈ నేపథ్యం లో మందాటి మౌనికకు సమీప బంధువులు ఫోన్ చేస్తే వారు స్పందించక పోవడంతో కుటుంబంలో ఘర్షణ పడి వుంటారన్న అనుమా నంతో ఇంటి వద్దకు బంధువులు రాగా ఇంటికి తా ళం వేసి వుంది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు తాళం పగులగొట్టి చూడగా మౌనిక, కృష్ణయ్య, శాంతమ్మలు రక్తపు మడుగుల్లో విగత జీవులై పడివున్నారు. ఈ సమాచారం అందుకున్న కావలి డిఎస్పీ వెంకట రమణ, కావలి రూరల్ సిఐ రాజేష్, ఎస్ఐ శేఖర్‌బాబులు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంకు, జిల్లా ఎస్పీకి సమాచారం అందించారు. ఈ సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ తిరు మల్లేశ్వ రరెడ్డి హుటాహుటిన హత్య జరిగిన ఇంటిని, పరి సర ప్రాంతాలను పరిశీలించి ప్రాథమిక సమాచారం తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ తిరుమల్లేశ్వరరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ ఈ సంఘటన దారుణ హత్యగా పరిగణించామని తెలిపారు. ఇంటి యజమానులు మందాటి మాల్యాద్రి, మందాటి మౌలి, మందాటి ధనమ్మ కనిపించక పోయే సరికి అనుమానాలు బలపడుతు న్నా యని ఆకోణంలో లేదా మరేతర కారణాలైనా ఈ హత్యకు దారితీసి వుంటుందన్న విషయాలపై క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్ ద్వారా పరిశీలిస్తున్నామని తెలిపారు. దీనికి బాధ్యు లైన వారిని త్వరలో అదుపులోకి తీసుకుంటామని ఎస్పీ వెల్లడించారు.





**ముగ్గురు హత్యతో కలవరపడిన బోగోలు మండలం....**

బోగోలు మండలం కొండబిట్రగుంటలో ఆదివారం వెలుగు చూసిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు అతి దారుణంగా హత్యగావింపబడటంతో ఈ వార్త మండలమంతా దావాలనంలా వ్యాపించి మండల ప్రజలు ఉలిక్కిపాటుకు గురయ్యారు. ఇటీవలకాలంలో మండలంలో ఇటువంటి సంఘటనలు జరగకపోవడంతో ఒక్కసారిగా ఈ సంఘటనతో భయబ్రాంతులకు గురయ్యారు. అయితే ఈ సంఘటనకు సంబంధించి గ్రామస్తుల సమాచారం మేరకు మందాటి మౌనికతో ఆమె భర్త మందాటి మధు మృతి అనంతరం తరచు గొడవలు పడుతుండేవారని వారు పేర్కొంటు న్నారు. మృ తదేహాలను శవపరీక్ష నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించి కావలి రూరల్ సిఐ రాజేష్ దర్యాప్తు చేస్తున్నారు.

# సమిష్టి భాగస్వామ్యంతో మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందాం




**ఆత్మకూరు, ఆగస్ట్6ప్రభాతవార్త:** కన్నతల్లికి , ఉన్న ఊరుకి సేవ చేయాలని ప్రతి ఒక్కరికి ఆశ ఉంటుందని ఆ ఆశనెరవేర్చుకునేందుకు దారి తెలియక చేయాలని ఉన్నా చాలా మంది ఆగిపోతుంటారు. అలాంటి వారి సమిష్టి భాగస్వామ్యంతో మన ఆత్మకూరు నియోజకవర్గాన్ని మనమంతా కలసి అభివృద్ధి చేసుకుందామని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బెంగుళూరులోని నోవాటెల్‌హోటల్లో ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన వివిధ హోదాలవారితో బెంగుళూరులో ఉంటున్న ప్రముఖులు, ఉద్యోగులు, వ్యాపారులతో ఆయన డెవలప్‌మెంట్ ఫోరం బెంగుళూరు చాప్టర్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ప్రాంతంలో తాను పర్యటించిన సమయంలో ప్రభుత్వ పరంగా చేయాల్సిన పనులు చాలా వరకు జరిగినా ఇంకా కొన్ని పనులు మిగిలి ఉన్న విషయాన్ని గుర్తించానని ఆ ఆలోచనతో రాజకీయాలకు అతీతంగా ఆత్మకూరు డెవలప్‌మెంట్‌ఫోరం ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వం ద్వారా సాధ్యమైనంతవరకు పనులు చేస్తూనే మన ప్రాంతానికి మనం చేయాల్సిన అభివృద్ధిని ఇఎడిఎఫ్ ద్వారా చేయాలని కోరుకున్నానని, ప్రనతి ఒక్కరి భాగస్వామ్యంతో మన ప్రాంత సమస్యలను మనం దూరం చేద్దామన్నారు. ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరంద్వారా మొదటిగా 10కోట్ల రూపాయల నిధులతో ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్‌ను నిర్మాణం చేశామన్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామంలో సమస్యలను పూర్తిగా జాబితా రూపంలో సిద్ధం చేసుకున్నామని ఒక్కొక్కటిగా అన్ని పూర్తి చేసుకునేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన మౌళిక వసతుల ఏర్పాటు వద్ద నుంచి డిజిటల్ క్లాస్ రూంల వరకు విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా ప్రనతి రంగంలో అందరి సహకారం అవసరమన్నారు. ఎవరికి ఏప్రాంతవాసులకు సహాయం చేయాలని అనుకుంటారో ఎడిఎఫ్ వెబ్‌సైట్ లో చాలా వరకు పొందుపరుస్తున్నామన్నారు. త్వరలో ఎడిఎఫ్ హైదరాబాద్, చెన్నై చాప్టర్లను ప్రారంభిస్తామన్నారు. ఈసందర్భంగా పలువురు ఆయన్ను అభినందించారు.

# ప్రతిపక్ష సభలను అడ్డుకోవడం సిగ్గుచేటు



**ఆత్మకూరు, ఆగస్ట్6 ప్రభాతవార్త:** ఆత్మకూరులో మూడురోజులుగా నిర్వహిస్తున్న సిపిఐ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణతా తరగుతుల నిర్వహిస్తుండగా ఆదివారం చివరిరోజు కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవివి సత్యనారాయణ హాజరయ్యారు. అనంతరం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్రంలో ప్రనభుత్వ తీరు వివాదాస్పదంగా ఉందని రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాలు రెండు కూడా ప్రజల క్షేమంకోసం కాకుండా తమ సొంత క్షేమం కోసం మాత్రమే పనిచేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో అరాచక ప్రభుత్వం నడుస్తుందని చెప్పడానికి నిదర్శనం ఇటీవల ప్రతిపక్ష నేతల సభలపై అధికారపార్టీ నేతలు జరిపిన దాడులేనన్నారు. ప్రతిపక్షాన్ని అడ్డుకోవడానికే పాలకపక్షం పాల్పడుతుందన్నారు. రాష్ట్రంలో కార్మిక, కర్షనక వర్గాల కడుపుకొడుతూ విశాఖ ఉక్కు లాంటి పలు ప్రభుత్వ రంగ సంస్థలను నిషేదం చేస్తూ ప్రవేటుపరం దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఈనెల 17నుండి రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్రకు శ్రీకారం చుడుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, జిలా ,, సహాయకార్యదర్శి మాలకొండయ్య, ఆత్మకూఉ నియోజకవర్గ కార్యదర్శి మధు, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగేంద్ర సాయి, జిల్లాస్థాయి నాయకులు ,కార్యకర్తలు హాజరయ్యారు.

## మహాశక్తితో మహిళ భవిష్యత్తుకు గ్యారెంటీ



**సైదాపురం ఆగష్టు 6 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షులు నారాచంద్రబాబునాయుడు మహిళ భవిష్యత్తుకు గ్యారెంటీ కొరకు మహాశక్తి కార్యక్రమాన్ని మిని మ్యానిపెస్ట్‌లో ప్రవేశపెట్టిడం జరిగిందని తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా అద్యక్షురాలు చక్రాల ఉషా తెలిపారు. మండలంలోని దేవ వేమూరు గ్రామంలో మండల పార్టీ అద్యక్షులు కట్టా మోహన్ కృష్ణారెడ్డి ఆద్వర్యంలో ఆదివారం మహిళల భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా మహాశక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులు కౌసల్యమ్మ, దిలీప్ చౌదరి, నలమారు వెంకటేశ్వర్లురెడ్డి, రమణయ్యనాయుడు, వరదబండి వెంకటేశ్వర్లురెడ్డి, విజయ్‌శేఖర్ మహిళలు పాల్గోన్నారు.

## అభివృద్ధి జరిగిందంటే టీడీపీ ప్రభుత్వంలోనే- దినేష్‌రెడ్డి



**విడవలూరు, ఆగష్టు6, ప్రభాతవార్త** : కోవూరు నియోజకవర్గం అభివృద్ధి చెందిందంటే అది ఒక్క టీడీపీ ప్రభుత్వంలోనేనని కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి కోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ముదివర్తి గ్రామంలో విలేకర్ల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు టీడీపీ ప్రభుత్వంలో జరిగినట్లు చెప్పారు. టీడీపీ ప్రభుత్వంలో తప్ప మరి ఏ ఇతర ప్రభుత్వంలో జరగలేదని చెప్పారు. మండలంలోని ఆర్అండ్‌బి రోడ్లు నిర్మాణాలు, కాలనీలను అభివృద్ధి పరిచినట్లు చెప్పారు. నేడు వైసీపీ ప్రభుత్వంలో అవినీతి రాజ్యమేలుతుందన్నారు. గతంలో ఎన్నికల ముందు చెప్పిన ప్రకారంగా అభివృద్ధి పథకాలను టీడీపీ ప్రభుత్వంలో అమలు జరిపామన్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు విశ్వసించడం లేదని, వైసీపీ పట్ల ప్రజలు విసుగుచెందారని అన్నారు. రాబోయేది టీడీపీ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఇమామ్ భాష, మాతూరి శ్రీనివాసులరెడ్డి, చెముకుల కృష్ణచైతన్య, చెమకుల శ్రీనివాసులు, జగదీష్‌రెడ్డి, షరీఫ్, మాజీ సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా గాయకుడు గద్దర్ మరణం ప్రజా ఉద్యమాలకు తీర్చలేని లోటు

**కావలి, ఆగస్టు 6 ప్రభాతవార్త:** ప్రజా పాటలకు గుర్తుగా ప్రజానౌకగా వినుతికెక్కి ప్రజా ఉద్యమాలకు ఊపిరులూదుతూ దశాబ్దాల పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి తన కలం, గళం వినియోగించిన ప్రజా గాయకుడు గద్దర్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్, తదితర సంస్థల గౌరవాధ్యక్షులు చాకలకొండ శారద తెలిపారు. చైతన్యబాటలో జనాలను నడిపించి స్ఫూర్తినిచ్చిన ప్రజా గాయకుడు గద్దర్ అన్నారు. హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో గుండె ఆపరేషన్ తర్వాత వచ్చిన సమస్యలకు చికిత్స పొందుతూ కన్నుమూయడం ఉద్యమకారులను తీవ్ర విషాదం కలిగించిందన్నారు. కర్షకుల కోసం, కార్మికుల కోసం వారి సమస్యల పరిష్కారాన్ని తనదైన సాహిత్యం, గానాలతో పాటల రూపంలో విస్తృతంగా తీసుకెళ్లిన గద్దర్ మరణం తీరనిదన్నారు

## ముసునూరులో జనం కోసం జనసేన



**కావలి, ఆగస్టు 6 ప్రభాతవార్త:** కావలి మున్సిపాల్టీ పరిధిలోని 14వ వార్డులో జనం కోసం జనసేన కార్యక్రమాన్ని ఆదివారం జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగింది. ప్రతి ఇంటికి జనసేన నాయకులు, జనసైనికులు వెళ్లి పవన్‌కళ్యాణ్ ఆశయాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికలలో గాజు గ్లాసుకు ఓటేసి కావలిలో జనసేన ఎమ్మెల్యేని గెలిపించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పవన్‌కళ్యాణ్‌ను సియంగా చేసుకోవాలన్నారు. ఈ వార్డులో ముసునూరు మెయిన్ రోడ్డు అధ్వానంగా వుందన్నారు. డ్రైనేజి సౌకర్యం లేక మురికినీరు రోడ్ల మీద ప్రవహిస్తుందన్నారు. వీధి లైట్లు కూడా లేవన్నారు. కావలి నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి సమ్మన వెంకట సుబ్బయ్య, పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయివిఠల్, కావలి నియోజకవర్గ పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు, 14వ వార్డు అధ్యక్షులు ఆలా శ్రీనాథ్, రుషికేష్, శరణ్, అగస్తిన్, సుధీర్, మస్తాన్, నాగార్జున, రాము, ప్రవీణ్, రెడ్డి సురేష్, మాధవ్, సతీష్, అజాం, కలేషా, వంశీ, మహేంద్ర తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

## మహాశక్తితో వైసీపీ ఓటమి ఖాయం



**కందుకూరు, ఆగస్టు6, ప్రభాతవార్త:** మహాశక్తి పథకం ప్రచారంలో భాగంగా కందుకూరు పట్టణంలోని 14, 17వ వార్డుల్లో తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రచారంతోపాటు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన తెలుగు మహిళలు భారీ సంఖ్యలో తరలిరాగా, మొదటగా బంగారమ్మతల్లి గుడి ప్రాంగణంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాశక్తి పథకంలోని అంశాలను ఇంటూరి నాగేశ్వరరావు మహిళలకు వివరించారు. తల్లికి వందనం పేరుతో ఒక కుటుంబంలో ఎంతమంది చదువుతుంటే వారికి ఏడాదికి 15వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. ఆడబిడ్డ నిధి పథకంద్వారా 18ఏళ్ల నుండి 60ఏళ్ల సంవత్సరాలు గల మహిళలకు నెలకు రూ. 1500 ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. దీపం పథకం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు అందిస్తామని తెలిపారు. జిల్లాలో మహిలలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తామపి తెలిపారు. టిడిపికి మహిళాశక్తి పెద్ద బలమని, గతంలోకూడా టిడిపి ప్రభుత్వ ఏర్పాటులో మహిళలు కీలకపాత్ర పోషించారని తెలిపారు. టిడిపి అధికారంలోకి రాగానే మహిళల కోసం మరిన్ని వినూత్న పథకాలను చంద్రబాబునాయుడు ప్రవేశపెడతారని, మహిళలంతా జగన్‌రెడ్డి పరిపాలనలో మోసాలను గ్రహించి రాబోయే ఎన్నికల్లో టిడిపికి మద్దతు పలకాలని, కందుకూరు నియోజకవర్గంలో టిడిపి గెలుపుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, ముచ్చు బ్రహ్మయ్య, స్థానిక నాయకులు రావి వెంకటేశ్వర్లు, రామలింగయ్య, కృష్ణమోహన్, కాకుమాని మాల్యాద్రి, బాలాజీ, మహిళా అధ్యక్షురాలు ముచ్చు రాజ్యలక్ష్మి, గుడ్లూరు మండల అధ్యక్షురాలు రమణమ్మ, శైలజ, కల్లూరి శైలజ, కంసాని మమూరి, దాక్షాయని, సీత, రాణి, ఎస్తేరమ్మ, రత్తమ్మ, సరిత, రసూల్, పద్మ, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు త్రాగి యువకుడు మృతి

**సైదాపురం ఆగష్టు 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రసంఘం గ్రామాంలోని గిరిజన కాలనీకి చెందిన యాకసిరి వెంకటేశ్వర్లు (25) ఆదివారం పురుగుల మందు త్రాగి మృతి చెందాడు. ప్రతి రోజు మద్యం సేవించి తల్లిదండ్రులతో గొడవ పడుతుండడంతో వారు మందలించే క్రమంలో మనస్తాపానికి గురై పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చల్లా వాసు తెలిపారు.

## జనసేనలో భారీగా చేరికలు

**నెల్లూరు, ఆగష్టు6 ప్రభాతవార్త-విద్య:** నగరంలోని స్థానిక 24వ డివిజన్ ఇందిరమ్మ కాలనీకి చెందిన సుమారు 50 కుటుంబాలకు చెందిన ప్రజలు ఆదివారం జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదరి గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో ఆ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి ఆయన కండువా కప్పి పార్టీలోనికి సాధరంగా స్వాగతం పలికారు. అనంతరం భారీ సభను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడుతు నెల్లూరురూరల్ జనసేన నాయకులు భాను, హేమచంద్ర యాదవ్, సురేష్ ల ఆధ్వర్యంలో స్థానికులు ఇంతమంది తమ పార్టీలో చేరటం సంతోషంగా ఉందన్నారు. ఇందిరమ్మ కాలనీ అంటే అందరూ పేదవారు నివాసం ఉండే వారని, నిత్యం కాయకష్టం చేసుకుని జీవనం సాగించేవారాన్నరు. ఈ ప్రాంతం నగరంలో కలిసిగా ఇంతవరకు ఇక్కడ వారికి మౌళిక వసతులు కల్పించక పోవటం విచారకరమన్నారు. కనీస సదుపాయాలు లేక, వీరు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే అధికారులు , నాయకులు స్పందించి సదుపాయాలు కల్పించాలని కోరారు. తమ అధినేత పవన్‌కల్యాణ్ చేపట్టిన వారాహి యాత్రకు ప్రజలనుండి అనూహ్య స్పందన వస్తుందన్నారు. ఈ యాత్ర విజయవంతం కావటంతో అనేకమంది నాయకులు, ప్రజలు తమ పార్టీలోకి చేరేందుకు స్వచ్ఛందంగా వస్తున్నారని, ఇది శుభపరిణామన్నారు. పేదలకు ఉచిత విద్య, ఉచిత కార్పొరేట్‌స్థాయి వైద్యం, నిరుద్యోగులకు ఉపాది కల్పనే జనసేన ప్రధాన ఎజెండా అని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేసి ప్రభుత్వం అవలంబిస్తున్న ఏకపక్ష విధానాలపై పోరాటాలు సాగించాలని, తద్వారా వారికి అవగాహన కల్పించాలన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన జెండా ఎగురవేయటమేలక్ష్యంగా పనిచేయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్‌గౌడ్, సురేష్, నగేష్, ఖలీల్, బన్నీ, శ్రీను, శ్రావణ్, వర. రాజా, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పోలేరమ్మ తిరుణాలల్లో పాల్గొన్న ఇంటూరి రాజేష్



**ఉలవపాడు, ఆగష్టు6, ప్రభాతవార్త** : ఉలవపాడులోని శ్రీ పోలేరమ్మతల్లి తిరుణాల సందర్భంగా అమ్మవారి పూజా కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు, కందుకూరు నియోజకవర్గ యువనాయకులు ఇంటూరి రాజేష్ పాల్గొన్నారు. అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడిని మర్యాదపూర్వకంగా కలిసిన మాతం



**నెల్లూరు ఆగస్టు 6, ప్రభాతవార్త-వైద్యం:** ఇటీవల కాలంలో కిడ్నీకి సంబంధించిన చికిత్స చేయించుకున్న నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్‌ను టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు నగరంలోని హరనాథపురంలో ఆదివారం ఆయన నివాసంలో అజీజ్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అదికార ప్రతినిధి మాతంగి కృష్ణ మర్యాదపూర్వకంగా నారా చంద్రబాబునాయుడుని కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛానిచ్చి సన్మానించారు.

## 2024లో టిడిపి అధికారంలోకి రావడం తధ్యం

**ముత్తుకూరు, ఆగస్టు6, ప్రభాతవార్త:** 2024లో జరిగే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం తధ్యమని కృష్ణపట్నం టిడిపి నాయకులు అన్నారు. ఆదివారం కృష్ణపట్నం పంచాయతీలోని కాకుండా ఎవరి ఇంటికి వచ్చిన వారికి సహాయం చేసే మంచి మనసుతె కలిగిన స్థానిక టిడిపి నాయకులు, టిడిపి మండల టిఎన్‌టియుసి అధ్యక్షులు రాగాల శివకృష్ణ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ టిడిపి నాయకులు మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో టిడిపి బంపర్ మెజారిటీతో గెలుస్తుందని నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా సరే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. అనంతరం శివకృష్ణ మాట్లాడుతూ చుట్టుపక్కల పరిశ్రమల్లో చదువుకున్న నిరుద్యోగులకు ఒక ఉద్యోగ అవకాశాలు వచ్చిన ధాఖలు కూడా లేవన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని నిరుద్యోగులకు ఆయన హామీ ఇచ్చారు. వైసీపీ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించడం జరుగుతుందని, మా ప్రభుత్వ హయాంలో ఇలాంటి సంఘటనలు ఎక్కడ జరిగిన ధాఖలాలు లేవని ఆయన గుర్తుచేశారు. కార్యకర్తలకు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఎల్లవేళలా అండగా ఉంటారని, ఏ సమస్య వచ్చినా నా వద్దకు రండి నేనున్నానంటూ భరోసా ఇచ్చిన నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అధిక మెజారిటీతో సర్వేపల్లి నియోజకవర్గంలో గెలిచేందుకు నడుం బిగించి సైనికుల పనిచేసే రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని సర్వేపల్లి నుంచి చంద్రమెహన్‌రెడ్డిని అసెంబ్లీకి పంపించాలని ఆయన అన్నారు. భారీ కేకును కట్‌చేసి కార్యకర్తలకు ,అభిమానులకు నాయకులకు పంచిపెట్టారు.

## చంద్రబాబునాయుడుని కలిసిన డి.వి.కృష్ణారెడ్డి



కావలి, ఆగస్టు 6 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఆదివారం కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, యువపారిశ్రామిక వేత్త దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కావలి కాలువ నీటి మట్టాన్ని పరిశీలించిన సోమశిల ఎస్ఐ



**సంగం ఆగష్టు 6 ప్రభాతవార్త:** కావలి కాలువ వద్ద రెగ్యులేటర్ నీటి మట్టాన్ని ఎస్ఐ రమణారెడ్డి పరిశీలించారు. కావలి కాలువ వద్దకి చేరుకున్న జలదంకి మండలం చినక్రాక, వేములపాడు, కోదండరామపురంగ్రామాలకు చెందిన రైతులు తమ పొలాలకు సాగునీరు సక్రమంగా అందదండంలేదని సోమశిల ఎస్ఐకి విన్నవించారు. ఈ నేపద్యంలో ఎస్ఇ రమణారెడ్డి మాట్లాడుతు ఇబ్బందులు లేకుండా సాగునీరు అందిస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో కావలి కాలువ సిబ్బంది, రైతులున్నారు.

## ప్రజల సమస్యలకోసం పోరాడే పార్టీ జనసేన



**బుచ్చి ఆగష్టు 6 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని పద్మావతి కళ్యాణ మండపంలో జనసేన కేర్‌టేకర్ గుడి హరిరెడ్డి, చప్పిడి శ్రీనివాసులు నేతృత్వంలో మండలం నాయకుల ఆద్వర్యంలో జనసేన క్రీయాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దేశంలో కార్యకర్తల గురించి వారి బాగోగుల గురించి ఆలోచించే పార్టీ జనసేన అని వారు స్పష్టం చేశారు. జనసేన అద్యక్షులు పవన్ కళ్యాణ్ జనసైనికుల బాగుకోసం ఆలోచించి మంచి మనస్సుతో ప్రమాదభీమాని ఏర్పాటు చేశారని అన్నారు. మండలంలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలపరిచేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజల సమస్యలకోసం నిరంతరం పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ ఆశయసాదనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో జనసేన మండల పార్టీనాయకులు మాదవ్, ఉపాద్యాక్షులు తుమ్మల ప్రసాద్, కోవూరు నియోజకవర్గ కేర్‌టేకర్‌గా బాద్యతలు చేపట్టి గుడి హరిరెడ్డి, శ్రీనివాసులు నిత్యం తమ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పార్టీ అభ్యున్నతికి కృషి చేసే విధంగా కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శిమున్వీర్, కోవూరు మండల అద్యక్షులు అల్తాప్, మండలనాయకులు ప్రసాద్, సురేష్, సాయికృష్ణా, సుధీర్, సాయి, నాయబ్, అభి, జనసైనికులు పాల్గోన్నారు.

## రాష్టంలో విధ్వంసాలు సృష్టిస్తున్న చంద్రబాబునాయుడు !



**కావలి, ఆగస్టు 6 ప్రభాతవార్త:** ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో విధ్వంసాలు సృష్టిస్తున్నాడని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి దుయ్యబట్టారు. కావలి ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగు రోజులుగా చిత్తూరు జిల్లా పుంగనూరులో జరిగిన ఈ ఘటన వైసిపి నేతలం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అర్హులందరికి సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తున్నారన్న ఓర్వలేక చంద్రబాబునాయుడు విధ్వంసాలు సృష్టిస్తున్నాడన్నారు. అంతేకాకుండా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అందరికి సర్టిఫికేట్లు అందజేయడం జరిగిందన్నారు. వాలంటీర్లు, అధికారులు, గృహ సారధులు, వైసిపి నాయకులు పేదల పక్షాన నిలబడి పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో జగనన్నకు రాష్ట్ర ప్రజలు నీరాజనం పలుకుతున్నారన్నారు. చిత్తూరు జిల్లాలో అక్కడ టిడిపి గెలిచేదే లేదన్నారు. పచ్చ మీడియా సృష్టిస్తూ వైసిపిపై నిందలు వేస్తుందన్నారు. పోలీసులోళ్ళను అనరాని మాటలు అంటున్న వ్యక్తి చంద్రబాబునాయుడు అన్నారు. ఏ ప్రతిపక్ష నాయకుడు ఇలాంటి విధ్వంసం సృష్టించలేదన్నారు. ఈ రాష్ట్ర ప్రజలు వద్దన్నా ఇంకా వస్తున్నాడన్నారు. ఆయనకు ఒక దత్తపుత్రుడు మద్దతు ఇస్తున్నాడన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఎలా మద్దతు ఇస్తారని ఆయన ప్రశ్నించారు. ఆయన ప్రగల్బాలు ఇక చెప్పనక్కరలేదన్నారు. ఈ సమావేశంలో ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్‌యాదవ్, వైసిపి నేతలు కేతిరెడ్డి జగదీష్‌రెడ్డి, కుందుర్తి సోదరులు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, కనపర్లపూడి వెంకట నారాయణ, జంపాని రాఘవులు, పొనుగోటి అనూరాధ, షేక్ చెన్నయ్య, గుర్రం వెంకటేశ్వర్లు(జివి), మండలి కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సైనికులకు పార్టీ అండగా నిలుస్తుంది



**వెంకటాచలం ఆగస్టు 6 ప్రభాతవార్త:** జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు జనసేన పార్టీ ఎప్పుడు అండగా నిలుస్తుందని జిల్లా జనసేన అద్యక్షులు మనుక్రాంత్ తెలిపారు. మండల పరిదిలో సర్వేపల్లి గ్రామంలో జనసేన పార్టీ కార్యలయంలో ఆదివారం క్రియాశీలక సభ్యత్యాలు పంపిణి కార్యక్రమాని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బోబ్బేపల్లి సురేష్‌నాయడుతో కలిసి ప్రారంభించారు. అనంతరం మనుక్రాంత్‌రెడ్డి మాట్లడుతూ ఇప్పటి వరకు ఏపార్టీ కూడ నాయకులు కార్యకర్తలు గురించి పట్టించుకోలేదన్నారు. పవన్ కళ్యాణ్ కార్యకర్తకు కష్ట వచ్చిందిని తెలియగానే వెంటనే పార్టీ అండగా నిలిచిందన్నారు. ప్రమాదం జరిగితే 50 వేలు ప్రాణాలు కోల్పోతే అ కుటుంబానికి 5 లక్షల బీమా అందే విదంగా క్రియాశీలక సభ్యత్యాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే జనసేన పార్టీని గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వా వైపత్యాలను ప్రజల వద్దకు తీసుకోని వెళ్లీ చైతన్య చేయలన్నారు. గ్రామ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి పార్టీ బటోపేతానికి కృషి చేయలన్నారు. ఈకార్యక్రములో పెనిశెట్టి మల్లికార్జున, రహీం, గణపతి, ప్రసాద్, శ్రీహరి, సందీప్, జాకీర్, అశోక్, తదితరులు పాల్గోన్నారు.

## కూలిన అంబేద్కర్ భవనం సన్‌సైడ్ ... తప్పిన పెద్ద ప్రమాదం



**బుచ్చి, ఆగస్టు 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని పార్కు ఎదురుగా ఉన్న అంబేద్కర్ భవనం మరమ్మ త్తులు చేయించాలని దళిత బహుజనసేవా సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి బాబురావు డిమాండ్ చేశారు. అంబేద్కర్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అనేక సార్లు అంబేద్కర్ భవనం మరమ్మత్తులు చేయాలని ఎఎస్‌డబ్ల్యూకి, వార్డన్‌కి తెలియజేశామని వారు పట్టించుకోలేదని చెప్పారు. రాత్రి అంబేద్కర్ భవన సన్‌సైడ్ కూలిపోయిందని అన్నారు. అదే ఏదైనా ఫంక్షన్ జరుగుతున్న సమయంలో సన్‌సె ైడు కూలి వుంటే పెద్ద ప్రమాదం జరిగి ఉండేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఎంపి ఉక్కాల రాజేశ్వరమ్మ హయాంలో నిర్మాణం చేసిన ఈ భవనం ఇలా దెబ్బతిన పోతుంటే చాలా బాధగాఉందని వారు వాపో యా రు. కలెక్టర్, శాసనసభ్యులు స్పందించి అంబేద్కర్ భవనం మరమ్మత్తులు చేయించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో దళిత బహుజన సేవా సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు చడమాల శివరావు, ట్రెజరర్ ఆళ్ళ అంకయ్య, గౌరవాధ్యక్షులు బి .వెంకటస్వామి, ఇసి మెంబర్ జ్యోతి చెన్నయ్య, పైడిపాటి రమణయ్య, బుచ్చి మండల కన్వీనర్ వడ్డె మాలా ద్రి, మాట్లాడుతు అంబేద్కర్ భవనంకి వస్తున్న నగదు ఏమి అవుతుందని వారు ప్రశ్నించారు. దీనిపైన కూడా విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. ఉత్తరం వైపున ఖాళీ స్థలంలో రేకులు వేయించాలని దాని వల్ల ఫంక్షన్‌లు చేసుకునే వాళ్లకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

## డిస్టిలరీస్ చైర్మన్ మల్లికార్జునగౌడ్‌ను సత్కరించిన యంయస్ గౌడ్



**కావలి రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిస్టిలరీస్ అసోసియేషన్ చైర్మన్‌గా ఎన్నికైన నాశిన మల్లిఖార్జున్‌గౌడ్‌ను నెల్లూరు జిల్లా గౌడ సంఘం జిల్లా కమిటీ సభ్యులు, కావలి రూరల్ మండల గౌడ సంఘం నాయకులు యం.యస్.గౌడ్ పూలబొకె అందజేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. నెల్లూరు మినీ బైపాస్ రోడ్డులో ఆదివారం మల్లిఖార్జున్‌గౌడ్‌కు అభినందన సభ జరిగింది. ఈ సభలో ఆయ నను యం.యస్.గౌడ్ సత్కరించారు. అనంతరం నెల్లూరు జిల్లాలో, కావలి మండలంలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి ఆయనకు తెలియజేశారు. కల్లు గీసే సమయంలో ప్రమాదవశాత్తు పడిన ప్పుడు వారికి అందజేసే సహాయం, తదితర వాటి గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నేతలు ఉప్పాల వెంకట్రావుగౌడ్, ఉప్పాల శ్రీనివాసులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వ్యాఖ్యలకు భగ్గుమన్న దళిత సంఘాలు




**బిట్రగుంట, ఆగస్టు 6 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఇటీవల ఇస్కపల్లి శంభుని పాళెంలో పర్యటిస్తూ శంభునికాపులను ఎస్సీ జాబితాలో చేర్పించి రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇవ్వడంపై ఆదివారం బోగోలులోని దళిత సంఘాలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. బోగోలు అంబేద్కర్ విగ్రహం ఎదుట దళిత సంఘర్షణ సమితి ఎస్.మల్లి నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ జాబితాలో శంభునికాపులను చేర్పిస్తామని ఎమ్మెల్యే ప్రకటించడం మాల, మాదిగలకు ద్రోహం చేయడమేనని విమర్శించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు కల్పించిన రిజర్వేషన్ల వల్ల తాము ఉపాధి పొందుతున్నామని దాని చూసి ఓర్వలేక ఎన్నికల ముందు నేతలు ఇతర కులస్తులకు రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే ఎమ్మెల్యే ఈ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని లేకుంటే తామంతా జిల్లా, రాష్ట్రవ్యాప్త ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జైభీమ్ అంబేద్కర్ సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షుఉ బత్తల రవిచంద్ర, మైనార్టీ నాయకుడు జహీర్, అశోక్, వీరంబట్లు, సాల్మన్, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోటి రూపాయల వ్యయంతో రామాలయ జీర్ణోద్ధరణ పనులు వేగవంతం



**కోవూరు, ఆగస్టు6 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంట ర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో గత వందే ళ్లకు పూర్వం ఉన్న ఆలయాన్ని పూర్తిగా తొలగించి సుమారు కోటి రూపాయల వ్యయంతో నూతన ఆలయ నిర్మాణానికి ఆలయ చైర్మన్ కాటంరెడ్డి కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. ఈ మేరకు గత సంవత్సరం నుంచి ఆలయ నూతన నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతూన్నయి. నూతనంగా ఆలయ ప్రాంగణంలో పెళ్లిళ్ల చేసేందుకు వేదికను ఏర్పాటు చేయడమే కాకుండా పెళ్లి కుమార్తె, పెళ్లికుమారుని గదులు కూడా ప్రత్యేకంగా నిర్మించేలా ఆలయ చైర్మన్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. దీంతో పాటు విశాలమైన ఈ ప్రాంగణంలో భోజనశాల, మరుగుదొడ్లు కూడా నిర్మాణం చేసేలా చర్యలు తీసుకున్నారు. విజయదశమి పర్వదినం సందర్భంగా ఈ ఆలయాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చైర్మన్ కృష్ణారెడ్డి తెలిపారు. ఇప్పటికే 75 శాతం పనులు పూర్తికావడం జరిగిందని, మిగిలిన పనులు కూడా యుద్ధప్రాతిపదికన పూర్తిచేసేలా



చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆలయ గోపురంలో కూడా అవసరమైన చోట్ల నూతనంగా బొమ్మ లు ఏర్పాటు చేయడం , వాటికి రంగులు వేసే కార్యక్రమాన్ని కూడా చేపడుతూన్నరు. ఈ ఆలయాన్ని చూసేందుకు వచ్చిన భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## చంద్రబాబునాయుడుని కలిసిన సాబిర్‌ఖాన్



**నెల్లూరు ఆగస్టు 6, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా ఆయనను నెల్లూరు జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. చంద్రబాబునాయుడికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాని అందచేశారు.

## యానాదుల రాజకీయభేరి వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



**నెల్లూరుటౌన్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** యానాదులు తమ భవిష్యత్ కార్యచరణ కోసం కదరా యానాది తరలిరా గుంటూరు కార్యక్రమాన్ని సెప్టెంబరు 9వ తేదిన ఛలో గుంటూరులోని కాసు బ్రహ్మానందంరెడ్డి స్టేడియంలో లక్ష మంది యానాదులతో యానాదుల రాజకీయ భేరి వాల్‌పోస్టర్‌ను యానాదుల పొలిటికల్ ఫోరం నేతలు ఆదివారం ఆవిష్కరించారు. ఆదివారం నెల్లూరులోని వెన్నెకలంటి రాఘవయ్య భవన్‌లో యా నాదుల పొలిటికల్ ఫోరం నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొలిటికల్ ఫోరం కన్వీనర్ కె.సి.పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 10 లక్షల జనాభా కలిగిన యానాదులకు ఎమ్మె ల్సీ ఇవ్వాలని కోరారు. యానాదులను గుర్తించిన వారికే ఓటు వేస్తామన్నారు. రాజకీయ పార్టీలు యానాదులను ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుని మోసం చేస్తున్నారన్నారు. యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్, ఎమ్మెల్సీ ఇస్తామని జగన్ మోసం చేశారన్నారు. యానాదులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు రాపూరు క్రిష్ణయ్య, యల్లంపల్లి రమేష్, తిరువీధి సతీష్, మహిళా నాయకురాళ్ళు చెంబేటి శ్రీనివాసులు, మానికల మురళి, దా సరి పోలయ్య, పొలిటికల్ ఫోరం నాయకులు, గిరిజన ఉద్యోగ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**నెల్లూరుటౌన్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** నెల్లూరు పార్లమెంటు సభ్యులు నెల్లూరు రూరల్ ఇన్‌చార్జ్ ఆదాల ప్రభాకర్‌రెడ్డి సతీమణి వింధ్యవల్లి అమ్మ, తండ్రి రావూరి వెంకటసుబ్బారెడ్డి వర్ధంతి సందర్భంగా నారాయణరెడ్డి పేటలోని బాపూజీ వృద్ధుల ఆశ్రమం నందు సీనియర్ సిటిజన్స్ వృద్ధులకు అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగాంరెడ్డి, కమలాకర్‌రెడ్డి, స్వర్ణ వెంకయ్య, 1, 2 డివిజన్ కార్పొరేటర్లు నాగరాజు, రామ్మోహన్, శివ, సునీల్‌రెడ్డి, ఓట్లూరు సుధాకర్ యాదవ్, లచ్చారెడ్డి, కోటేశ్వరంరెడ్డి, హరిబాబు యాదవ్, రామిరెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు, బాపూజీ వృద్ధుల ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

## సర్పంచ్ నిధుల కోసం జరిగే పోరాటంకు తరలిరండి



**బుచ్చి ఆగస్టు 6 ప్రభాతవార్త** భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరీ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 10 వ తేది సర్పంచ్‌లకు మద్దతుగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వ హించేందుకు సిద్ధమైయ్యారని బిజెపి అధ్యక్షులు ఐన కోట రఘురామయ్య తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం మండ లంలోని ఐదు గ్రామ పంచాయితీ సర్పంచ్‌లను కలిసి మద్దుతుగా ఈనెల 10 వ తేది జిల్లా కలెక్టర్ కార్యాల యం ముందు నిర్వహించే ధర్నాకు రావాలని ఆహ్వాన పత్రిక అందించారు. ఈకార్యక్రమంలో బిజెపి కోవూరు మండలం ఇంచార్జి కాసా శ్రీనివాసులు, మండల ప్రధానకార్యదర్శి బేతిరెడ్డి నగేష్, రమణారెడ్డి, అంబటి జనార్ధన్, వెంకటేష్‌నాయుడు, పడవల చంద్ర పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభతో అంతిమ యుద్దానికి సిద్దం



**జలదంకి, ఆగస్ట్6, ప్రభాతవార్త:** వర్గీకరణ విషయంలో మాదిగ ప్రజలను మోసంచేసిన పార్టీలతో రాజకీయంగ తాడో పేడో తేల్చుకునేందుకు మాదిగల విశ్వరూప మహా సభతో అంతిమయుద్దానికి సిద్దంకావాలని ఎం.ఎ స్.పి జిల్లా ఇన్‌చార్జ్ సూరిపాక వాసుదేవరావుమాదిగ, జిల్లా కన్వీనర్ పందిటి అంబేత్కర్ మాదిగలు పిలుపు నిచ్చారు. జలదంకి ఎస్.సి కాలనీలో ఎం.ఎస్.పి సీనియర్ నాయకుడు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్‌పై సమావేశం జరిగింది. ఈసందర్భంగ వారు మాట్లాడుతు మేము అధికారం లోకి వచ్చిన 100రోజుల్లోనే ఎస్.సి వర్గీకరణ చేస్తామని హామీఇచ్చి తొమ్మిదేళ్ళు గడుస్తున్నప్పటికి వర్గీకరణ అంశాన్ని పరిష్కరించడంలో నమ్మంచి మోసంచేసిన పార్టీగ బి.జె.పి నిలిచిందని దుయ్యబట్టారు. రాష్ట్ర ము ఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్గీకరణకై డిల్లీకి అకిలపక్షాన్ని తీసుకువెళ్ళాలని లేదంటే ఆపార్టీతోపాటు వర్గీకరణ విషయంలో మోసంచేసిన పార్టీలతో రాజకీయంగ తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరిం చారు. చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఉదయగిరి నియోజకవర్గం జలదంకి మండలంనుంచి మాదిగ ప్రజ లు అదికసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. వర్గీకరణే అక్షంగా ఆగస్ట్ మూడవవారంలో జరగబోయే మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదంచేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఎం.ఇ.ఎఫ్ జిల్లా ఉపాద్యక్షుడు రావినూతల చినరాములు, ఎం.ఆర్.పి.ఎస్ నాయ కులు చెరుకూరు వెంకటేశ్వర్లు మాదిగ, దేవరపల్లి మాధవమాదిగ, కావలి శ్రీనివాసులుమాదిగ, కె.వి.పి.ఎస్ నాయకులు అంతోని, మనోజ్, డి శ్రీనివాసులు, ఒంగోలు శ్యామ్సన్, రాజేంద్ర, పందిటి జాని, పి ప్రవీణ్, మాదిగ విద్యార్ధినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లారీడీ మహిళ దుర్మరణం



**మనుబోలు, ఆగస్ట్6, ప్రభాతవార్త:** చెన్నై, కలకత్తా 16వనంబర్ జాతీయ రహదారిపై పోర్టురోడ్ కూడలివద్ద ఆదివారం ఉదయం మోటారుసైకిల్‌ను లారీడీకొంది ఈప్రమాదంలో సైదాపురం మండలానికి చెందిన పొదుపు మహిళ బి.కుసుమ దుర్మరణం చెందింది. సైదాపురానికి చెందిన పి చినగంగిరెడ్డి తనభార్య కుసుమఇద్దరు భార్యాభర్తలు నెల్లూరు రత్నం కాలేజిలో చదువు కుంటున్న తన కుమారుడ్ని చూడడానికి మోటారుసైకిల్‌లో బయలుదేరారు. పో ర్టురోడ్ వద్ద లారీడీకొనడంతో మోటారుసైకిల్ బోల్తాపడింది. ఈప్రమాదంలో వెనుకకూర్చున్న కుసుమ లారీచక్రాలకింద నలిగి నుజ్జు, నుజ్జయి అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. భర్త గంగిరెడ్డికిస్వల్పగాయాలు తగిలాయి. మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్ నిమిత్తం గూడూరుకు తరలించారు. లారీని అదుపులోకి తీసుకొని ఎస్.ఐ అజయ్‌కుమార్ కేసు ధర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజాకవి గద్దర్ మృతికి పి.సి.సి అదికార ప్రతినిది సంతాపం

**బిట్రగుంట, ఆగస్ట్6, ప్రభాతవార్త:** ప్రజాగాయకుడు గద్దర్ మృతికి పి.సి.సి అదికారప్రతినిది ఎల్.సురేష్‌బాబు ఒక ప్రకటనలో సంతాపం తెలిపాడు. బలహీనవర్గాల ప్రజానీకానికి యువతను ప్రజావుద్యమాలవైపు నడిపించిన యోధుడు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఆయన మృతి తీరనిలోటని వారి కుటుంబసభ్యులకు తన ప్రగాడ సంతాపం తెలిపాడు.

## ప్రతిభావంతులైన విద్యార్ధులకు ప్రోత్సాహకాలు



**ఉదయగిరి ఆగష్టు 6 ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరి పట్టణానికి చెందిన కంభంపాటి రోహిత్ 2023లో జరిగిన పదోతరగతి పరీక్షలలో 538 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. అదే విధంగా కంభం పాటి జయశ్రీ ఇండర్ మీడియట్ 2023 మార్చిలో జరిగిన పరీక్షలలో 962 మార్కుల తో ఉత్తీర్ణత సాధించారు. సాధారణ జర్నలిస్టు కుటుంబానికి చెందిన వీరు ఇరువురు చదువులో ప్రతిభ కనబరచినందుకు గాను వారికి నాయిబ్రాహ్మణ ఎంప్లాయిస్ సొసైటీ ఆద్వర్యంలో ప్రశంసాపత్రంతోపాటు నగదు ప్రోత్సాహన్ని అందించారు. విద్యార్ధులను తోటి జర్నలిస్టులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## చంద్రబాబు దృష్టికి గండిపాళెం ప్రాజక్టు



**ఉదయగిరి ఆగష్టు 6 ప్రభాతవార్త** ఉదయగిరి మండలం లోని తెలుగుదేశం పార్టీనాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ చెంచలబాబుయాదవ్ నాయకత్వంలో నెల్లూరుకు తరలివెళ్లారు. టిడిపి జాతీయ అద్యక్షులు ,మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడ్ని మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా చెంచలబాబుయాదవ్ మా ట్లాడుతు ఉదయగిరి నియోజకవర్గంలో గల మైనర్ ఇరిగేషన్ ప్రాజక్టు గండిపాళెం చెంచురామయ్య రిజర్వాయర్ నిధుల కొరతతో రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరు అంద డంలేదని కాలువల పూడిక తీయుటకు కూడా ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదని తెలిపారు. 19 గ్రామా లకు త్రాగునీరు., 20 వేల ఏకరాలకు సాగునీరు అందించే రిజర్వాయర్ నిధుల కొరతతో తీవ్ర ఇబ్బంది ఎదుర్కుంటుందని ఆయన దృష్టికి తీసుకొని వెళ్లినట్లు తెలిపారు. ప్రాజక్టుకు సంబందించిన చిత్రాలను చంద్రబాబుకు అందించినట్లు ఆయన తెలిపారు .ఈకార్యక్రమంలో ఉదయగిరి టిడిపినాయకులుకార్యకర్తలు పాల్గోన్నారు.

## బిటిఎలో పలువురు ఉపాధ్యాయులు చేరిక



**కావలి రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త** బహుజన టీచర్స్ అసోసియేషన్(బిటిఎ) కార్యాలయంలో ఆదివారం కావలి డివిజన్ కన్వీనర్ బి.ఆనంద్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బిటిఎ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. కావలి డివిజన్‌లోని ఆరు మండలాల్లో బిటిఎ సభ్యత్వ నమోదు పూర్తి చేసి నూతన మండలాలలో కూడా బిటిఎ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. బిటిఎ చేస్తున్న సర్వీసు చూసి, మహాత్మా జ్యోతిరావుపూలే, అంబేద్కరిజం పట్ల ఆసక్తి కలిగి జలదంకి మండలం నుండి పి.ఏసుదాసు, బి.రోశయ్య, కొండాపురం మండలం నుండి పదర్ల శ్రీనివాసులు, ఎఎస్‌పేట నుండి ఇస్మాయిల్, కావలి మండలం నుండి బి.నాగేంద్రలు జిల్లా, రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో ప్రధాన ఉపా ధ్యాయ సంఘాల నుండి బిటిఎలో చేరడం చాలా సంతోషంగా వుందని తెలిపారు. బిటిఎ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లం వేణుగోపాల్ మాట్లాడుతూ నూతనంగా చేరిన వారికి స్వాగతం పలుకుతూ ఇతర ఉపాధ్యా య సంఘాలలో వున్న బహుజన ఉపాధ్యాయులు బిటిఎలో చేరేలా కావలి డివిజన్ నాయకులు పనిచేయా లన్నారు. రాష్ట్ర అడిషినల్ జనరల్ సెక్రటరీ పి.ఆదినారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే చాలాకాలం నుండి పరిష్కారం కాని ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి లక్ష్మయ్య మాట్లాడుతూ ఆగస్టు 12వ తేది జిల్లా కేంద్రంలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగే 12 గంటల ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ట్రజరర్ మణి సుబ్బు, జిల్లా ప్రచార కార్యదర్శి కె.కృష్ణప్రసాద్, జిల్లా కార్యదర్శి టి.రవి, పి.శివరామయ్య, ఎ.సురేష్‌బాబు, చిట్టేటి శ్రీనివాసులు, పి.సదాశివయ్య, కె.శ్రీనివాసులు, ఎ.సురేష్‌బాబు, గుర్రం మాల్యాద్రి, జ్ఞానశేఖర్, సత్యనారాయణ రంతుల్లా, డి.రమణయ్య, గాలంకి మాల్యాద్రి, ఎ.కిషోర్, ఎ.తిరుమలేష్, బి.మాధవ, పి.శివకృష్ణ, కె.వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమకారుడి మృతి విషాదకరం



**వింజమూరు, ఆగస్ట్6ప్రభాతవార్త:** ప్రజా గాయకుడు , ఉద్యమకారుడు గద్దర్‌మృతి విషాదకరమని బిజెపి యువమోర్చానాయకులు పరుచూరి వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తన పాట లతో , మాటలతో ప్రజలను ఉత్తేజపరచిన విప్లవీరుడి మరణం బాధాకరమన్నారు. ఆయన మృతికి నివాళు లర్పించి ప్రగాఢసానుభూతి తెలిపారు . గద్దర్ ప్రజా ఉద్యమాల్లో, పౌరహక్కుల పోరాటాల్లో ఒక శకం ముగి సిందన్నారు. ఆయన ఆశయాలను కళాకారులు ముందుకు తీసుకెళ్ళాలన్నారు. ఆయన పేరు రెండు రాష్ట్రా ప్రజల గుండెచప్పుడుగా ఉందన్నారు. విప్లవజీవితాన్ని వదిలి ప్రజా ప్రతినిధిగా చట్టసభల్లోకి వెళ్ళాలనే గద్దర్ కోరిక నెరవేరకుండానే మృతిచెందాడన్నారు. ఇది బాధాకరంగా ఉందన్నారు.

## అనారోగ్యవంతులకు కాకర్ల ఆర్ధిక సహాయం



**సీతారామపురం ఆగష్టు 6 ప్రభాతవార్త** సీతా రామపురం మండలంలోని దేవిశెట్టిపల్లి గ్రామంలో గత కొంతకాలం పెరాలసిస్ వ్యాధితో బాదప డు తున్న మారాకుల పద్మ నిరుపేద కుటుంబాన్ని గు ర్తించిన కాకర్ల చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్‌కి తెలి యజేయగా వెంటనే స్పందించిన ఆయన ఆ కు టుంబానికి పది వేల రూపాయాలు నగదు సహా యం చేశారు. సహాయం స్దానిక తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ రామయ్య చేతులుగా మీదుగా అందించారు. అదే విధంగా సీతారామపురం మండలంలోని చిన్న నాగంపల్లికి చెందిన షేక్ ఖాజావలి తాపి మేస్త్రీగా పనిచేస్తు జీవనం సాగించే వాడు. కొన్ని సంవత్సరాల క్రితం జరిగిన ప్రమాదంలో తన కాళ్లకు ఆపరేషన్ చేసి రాడ్డు వేశారు. తన కాళ్ళలో అమర్చిన రాడ్డు బైటకు తీసి ఆపరేషన్ చేయించుకొనుటకు ఆర్థిక స్తోమత లేక ఏ పనికి వెళ్లలేని నిస్సాహాయ స్దితిలో ఉన్న విషయంను కాకర్ల ట్రస్టు అధినేత కాకర్ల సురేష్‌కి తెలియపరచగా సిమ్స్ హాస్పటల్‌లో 40 వేల రూపా యాలతో ఆయనకు ఆపరేషన్ చేయించారు. బాధిత కుటుంబం ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్‌నాయకులు కలివెల బాలస్వామి, టీచర్ రవికుమార్, ట్రస్టు కో ఆర్డినేటర్ మత్తూరు సుమన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్ధనలు



**ఇందుకూరుపేట, ఆగష్టు 6, ప్రభాతవార్త** మండలంలోని పల్లెపాడు పినాకిని సత్యాగ్రహ గాందీజీ ఆశ్ర మంలో కోకన్వీనర్ నెల్లూరు ర వీంద్రారెడ్డి ఆధ్వర్యంలో సర్వమత ప్రార్ధనలు ఆదివారం జరిగాయి. ఈ కార్యక్రమంలో ముందుగా కమిటీ సభ్యులు కందికట్ రాజేశ్వరి, గంటా విజయశ్రీ, నెహ్రూ భారతి వృద్దాశ్ర మ మేనేజర్ షేక్ సాహిద్ అహ్మద్ మహత్మగాంధీ విగ్రహానికి, పొనక కనకమ విగ్రహాలకు ఖాధి వస్త్రము, నూలుమాల సమర్పించారు. కోర్ కమిటీ సభ్యులు గంపల మంజుల విద్యార్ధులకు గాంధీ ఆశయాల గురించి వివరించారు. ఆశ్రమ సభ్యులు షేక్ అల్లాబక్షు, స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిటీ 45వ డివిజన్‌లో ఎమ్మెల్యే అనిల్ పర్యటన



**నెల్లూరు సిటీ, ఆగస్టు 6,ప్రభాతవార్త** నెల్లూరు నగరం 45వ డివిజన్ రామమూర్తి నగర్, కర్నాలమిట్ట, గచ్చుకాలువ, శ్రీనివాస అగ్రహారం తదితర ప్రాంతాల్లో నగర శాసనసభ్యులు అనిల్‌కుమార్ గడపగడపకు మన ప్రభుత్వం 145వ రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఏమి చేయలేరన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. 2024లో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎండి ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్ ముదిరెడ్డి వేదవతి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దినేష్‌రెడ్డిని అభినందించిన చంద్రబాబు



**కోవూరు, ఆగస్టు6 ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా సాగునీటి ప్రాజెక్టుకు సంబంధించి ఫొటో గ్యాలరీని కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దినేష్‌రెడ్డి ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ ఫొటో గ్యాలరీని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితో కలిసి చంద్రబాబు నాయుడుకు దినేష్‌రెడ్డి వివరించారు. కనిగిరి రిజర్వాయర్‌లో దోపిడీ, గ్రావెల్ మాఫియా గురించి చంద్రబాబుకు వివరించారు. ఈ కార్యక్రమానినఇ సంబంధించి ఫొటో గ్యాలరీ ఏర్పాటు చేయడంలో జిల్లా పార్టీ అప్పగించిన బాధ్యతను నిర్వహించిన దినేష్‌రెడ్డిని గ్యాలరీ బాగుందని చంద్రబాబు నాయుడు అభినందించారు.

## కోవూరు సర్కిల్‌లో 30 యాక్ట్ అమలు



**కోవూరు, ఆగస్టు6 ప్రభాతవార్త :** కోవూరు, ఇందుకూరుపేట పోలీస్‌స్టేషన్ల పరిధిలో 30 యాక్ట్ అమలలులో ఉందని కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని రెండు పోలీస్‌స్టేషన్ల ప్రాంతంలో ర్యాలీలు, భారీ సభలు , నిరసనలు , ధర్నా కార్యక్రమాలు చేపట్టాలంటే తప్పనిసరిగా పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలన్నారు. అనుమతి లేకుండా పై కార్యక్రమాలు నిర్వహిస్తే అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు.

## దౌర్జన్యాలకు, దోపిడీలకు కెరాఫ్ అడ్రస్సు వైసిపి



**కావలి, ఆగస్టు 6 ప్రభాతవార్త** టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల అధ్వానపరిస్థితిని పరిశీలిస్తున్న నేపథ్యంలో పుంగనూరులో జరిగిన ఘటన వైసిపి పార్టీ నీచ రాజకీయాలకు నిదర్శనమని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బా నాయుడు తెలిపారు. కావలి టిడిపి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా చేసినటువంటి చంద్రబాబునాయుడుని పుంగనూరులో అడ్డుకోవడం వైసిపి మంత్రి పెద్దిరెడ్డి దిగజారుడుతనానికి తెలియజేస్తుందని దుయ్యబట్టారు. పుంగనూరు ఏమైనా పాకీస్థానా అని ఆయన ప్రశ్నించారు. మీ దౌర్జన్యాలకు చంద్రబాబునాయుడు భయపడరన్నారు. కేవలం పెద్దిరెడ్డి దోపిడీలు ఎక్కడ బయటపడతాయోనని ఇటువంటి చర్యలు చేపట్టడం దుర్మార్గమన్నారు.ప్రజాస్వామ్యంలో సిగ్గుతో తలదించుకోవాలన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దౌర్జన్యాలకు, దోపిడీలకు కెరాఫ్ అడ్రస్సుగా మారిన ఈ మంత్రుల తాట తీస్తామని హెచ్చరికలు చేశారు. అనంతరం ప్రజాగాయకుడు గద్దర్ ఆకస్మిక మరణాన్ని చింతిస్తూ కాసేపు మౌనం పాటించారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర పార్టీ కార్యదర్శి మొగిలి కల్లయ్య, జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఏగూరు చంద్రశేఖర్, తెలుగు రైతు జిల్లా ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మస్తాన్, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ రఫీ అహ్మద్, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు కోట రమేష్, పట్టణ మైనార్టీ విభాగం అధ్యక్షులు అబ్దుల్ రహీం, టిడిపి నేతలు శానం హరి, ప్రళయకావేరి మల్లికార్జున, ఉప్పాల మాలకొండయ్య, కాండ్ర సతీష్, పట్టణ పార్టీ మహిళా నేతలు ద్రోణాదుల వాసంతి, అమరజ్యోతి, కొల్లూరు అశ్వని, శానం సువర్ణలక్ష్మి, రాపూరు రాధమ్మ, జాహీరాబి, హసీనా తదితరులు పాల్గొని మాట్లాడారు.

## ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే బీసీల డిమాండ్లను అమలు చేయాలి



**నెల్లూరుటౌన్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ బీసీ డిమాండ్లు అమలు చేయాలని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వుల్లి పాయల శంకరయ్య డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలోని జిల్లా స్టూడెంట్స్ కార్యాలయం నందు ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో భారతదేశాన్ని పాలించిన కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయే గానీ బీసీల అభివృద్ధికి కృషి చేసిన దాఖలాలే లేవని ఎక్కువ కాలం దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్ బీసీ కులాల గణాంకాలు, బీసీలకు ప్రత్యేక అట్రాసిటీ చట్టం, బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్, బీసీలకు ఇండస్ట్రియల్ పాలసీ, బీసీ మండల కమీషన్ అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో భారతదేశంలోని బీసీ ప్రజలు కాంగ్రెస్ పార్టీని పక్కన పెట్టారన్నారు. అదే కోవలో భారతీయ జనతా పార్టీ కూడా నడుస్తుందని, కానీ కొంతవరకు మాత్రమే భారతీయ జనతా పార్టీ బీసీలకు మేలు చేస్తుందన్నారు. భారతీయ జనతా పార్టీ న్యాయబద్ధమైన తమ డిమాండ్స్ అమలు చేస్తే భారతదేశంలో బీసీలకు మేలు చేసిన పార్టీ అవుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రస్తుతం జరిగే పార్లమెంటు సమావేశాల్లోనే తమ డిమాండ్లు అమలు చేస్తే 2024 ఎన్నికల్లో దేశవ్యాప్తంగా విజయఢంకా మోగిస్తుందన్నారు. అనంతరం విశాఖపట్నం జిల్లా సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా చెల్లుబోయిన సింహాచలం యాదవ్‌ను నియమించినట్లు ఆయన ప్రకటించారు. ఈ సమావేశంలో విశాఖపట్నం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు బంధం పైడిరాజు, యూత్ విభాగం అధ్యక్షులు సి.హెచ్.కొర్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాధర్నాని విజయవంతం చేయండి



**నెల్లూరు ఆగస్టు 6, ప్రభాతవార్త-వైద్యం** ఈనెల 10న రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న సర్పంచుల మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ లీగల్‌సెల్ జిల్లా అధ్యక్షుడు దాసరి ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం నీలగిరి సంఘం మండల అధ్యక్షుడు మళ్లీ రవి ఆధ్వర్యంలో 35వ డివిజనులో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ. 8,620కోట్ల పంచాయతీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి మళ్ళించిన రాష్ట్ర ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. తక్షణమే 14, 15 ఆర్థిక సంఘ నిధులను విడుదల చేయాలన్నారు. 10లోపు నిధులను నేరుగా సర్పంచుల ఖాతాల్లో జమ చేయకుంటే పార్టీలకతీతంగా భారతీయ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ల కార్యాలయాల ముందు రాష్ట్రవ్యాప్తంగా మహాధర్నా చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సర్పంచులు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు యాకసిరి ఫణిరాజు, తిరువీధి నారాయణ, రాహుల్, గుంజి రాజేష్, మళ్లీనేని మల్లిఖార్జున్, వెంకటయ్య, చరణ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళలను గాయపరిచిన అనిల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి



**ఇందుకూరుపేట, ఆగస్టు 6,ప్రభాతవార్త** మండలంలోని మైపాడు గ్రామంలో గిరిజన మహిళ యాటగిరి వెంకటరమణమ్మను నిర్దాక్షణ్యంగా నిర్భందించి గాయపరిచిన గంపల అనిల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీజేపీ గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు పోలీసులకు విజ్ఞప్తి చేశారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న రమణమ్మను కిడ్నాప్ చేసిన వ్యక్తులను గుర్తించి అరెస్టు చేయాలని కోరారు. మండలంలోని గిరిజనులపై జరుగుతున్న అరాచకాలను ఆయన తీవ్రంగా ఖండించారు. గిరిజన మహిళ సంఘటనపై స్పందించిన ఎస్సై రాజ్‌కుమార్, సీఐ రామకృష్ణారెడ్డి, డీఎస్పీలను అభినందించారు. రాష్ట్ర బీజేపీ గిరిజన మోర్చా ఉపాధ్యక్షునితో పాటు జిల్లా అధ్యక్షులు సీహెచ్ వరప్రసాద్, మండల అధ్యక్షులు ఎందేటి సురేంద్ర, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బట్టేపాడు సొసైటీని అభివృద్ధిపథంలో నడిపిస్తాను



**ఆత్మకూరు, ఆగస్ట్6 ప్రభాతవార్త:** ఆత్మకూరు మండల పరిధిలోని బట్టేపాడు సొసైటీని అభివృద్ధిపథంలో ముందు ఉంచేందుకు కృషి చేస్తానని నూతన చైర్మెన్ బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బట్టేపాడు పిఎసిఎస్ కార్యాలయంలో ఆదివారం రవికుమార్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార వ్యవస్థలో పిఎసిఎస్‌లు కీలకంగా ఉన్నాయన్నారు. ఈప్రాంత రైతులు ఈ సొసైటీ కల్పిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నెల్లూరుమాజీ ఎంపి ఎం.రాజమోహన్‌రెడ్డి, ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆశీస్సులతో తాను ఈ బాధ్యతలు స్వీకరించానన్నారు . తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయక చిత్తశుద్ధితో బ్యాంక్ పురోభివృద్ధికి పాటుపడతానన్నారు. సొసైటీ అధికారులు సమన్వయంతో ఎక్కువమంది రైతులకు రుణాలు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఈసందర్భంగా పలువురు నాయకులు ,రైతులు రవికుమార్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్‌లు డాక్టర్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, ఎస్.కె.సర్దార్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రుద్రకోటలోని శ్రీశ్రీ గంగమ్మ తల్లి పొంగళ్ళలో పాల్గొన్న మాలేపాటి



**కావలి, ఆగస్టు 6 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామంలోని శ్రీశ్రీ గంగమ్మ తల్లి పొంగళ్ళ కార్యక్రమంలో టిడిపి కావలి నియోజకవర్గ ఇనాచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుద్రకోట గ్రామంలోని టిడిపి నేతలు ఆయనకు భారీ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్యనాయకులు తుళ్ళూరు మల్లికార్జున, దాసరి శ్రీనివాసులు, పేరం రవిబాబు, పులుసు లక్ష్మయ్య, కాండ్ర సతీష్, డేగా శ్రీకాంత్, డేగా నిరంజన్, డేగా తిరుమల, వాకా ఓబుల్‌రెడ్డి, పలుసు రమేష్, కిన్నెర సతీష్, శివ, ముసునూరు వెంకట సుబ్బయ్య, చల్లా వెంకటేష్, పులుసు జగదీష్, మోహన్, అంకాల పరమేశ్వర్, పోతలబోయిన ఉదయ్, డేగా శ్రీనివాసులు, డేగా హరి తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**అల్లూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త** గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని అల్లూరు మండల పరిధిలోని ఇస్కపల్లిపాళెంలో ఆదివారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేపట్టారు. గ్రామంలో మత్స్యకారులు ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్‌లెట్లు అందజేసి సంక్షేమ పథకాల అందుతున్న తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్న పథకాలు పేద,మధ్యతరగతి ప్రజలకు ఎంతో చేయూతనిచ్చాయని తెలిపారు. సంక్షేమ పథకాలు అందని వారు వాలంటీర్ల ద్వారా నమోదు చేసుకొని లబ్దిపొందవచ్చునని తెలిపారు. సంక్షేమ పథకాలు ఇంత పెద్దఎత్తున రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుంటే తెలుగుదేశం పార్టీ లేనిపోని మాటలు చెప్పి ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి వుండే జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, వైసిపి మండల కన్వీనర్ దండా కృష్ణారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, బీద రమేష్‌యాదవ్, కోడూరు సాధక్‌రెడ్డి, బత్తల భక్తవత్సలరెడ్డి, దాసరి పోలయ్య, మేడా శ్రీనివాసులరెడ్డి, స్థానిక వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



**బుచ్చి ఆగస్టు 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం ప్రభుత్వ బిసి వసతి గృహం-1లో విద్యార్థులకు సహారా ఎడు ్యకేషనల్ అండ్ రూరల్ డవలప్‌మెంట్ సొసైటీ వారి ఆద్వర్యంలో దుప్పట్లు పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటి కలెక్టర్ మలవతు వెంకట సుధాకర్ వ్యవహా రించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు మీ తల్లిదండ్రులు చాలా పేదవారు వారు ప్రభుత్వ హాస్టల్స్‌లో మిమ్మల్ని చదివిస్తున్నారు. ప్రభుత్వం హాస్టల్ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుంది. ప్రతి ఒక్కరు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన కోరారు. పుచ్చలపల్లి రాధాకృష్ణారెడ్డి జ్ఞాపకార్ధం వారి కుమారుడు పుచ్చపల్లి సతీష్‌కుమార్‌రెడ్డి సహారు ఎడు ్యకేషనల్ అండ్ రూరల్ డవలప్‌మెంట్ వారికి దుప్పట్లు ఇప్పించారని వారికి సహారా ఎడ్యుకేషనల్ డవలప్‌మెంట్ వ్యవస్థాపకులు యజ్దాని భాషా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో బిసి హాస్ట్ వార్డన్ రమణయ్య దాతలకు, సహారా రూరల్ డవలప్‌మెంట్ వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో సొసైటీ సభ్యులు పఠాన్ రహమతుల్లాఖాన్ వసతి గృహం సిబ్బంది పాల్గొన్నారు.

## తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవు



**కోవూరు, ఆగస్టు6 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిదిలో రౌడీలుగా, కేడీలుగా అనుమానితులుగా రికార్డుకు ఎక్కినవారు ఇకనైనా తమ తీరు మార్చుకుని సత్ప్రవర్తన కలిగి ముందుకు సాగకపోతే చర్యలు తప్పవని కోవూరు ఎస్సై డి. వెంకటేశ్వరరావు హెచ్చరించారు. కోవూరులోని పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం రౌడీ మేళా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వివిధ కారణాల మూలంగా ఇటువంటి ముద్ర పడిన వారు తమ తీరును మార్చుకుని సన్మార్గంలో ముందుకు సాగాలన్నారు. లేనిపక్షంలో మీపై తీవ్రమైన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన వారిని హెచ్చరించారు.

## ఎట్టకేలకు పడుగుపాడులో ఆక్రమణల తొలగింపు





**కోవూరు, ఆగస్టు6 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు ప్రాంతంలో ఇటీవల మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ చొరవ, కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి స్ఫూర్తితో స్థానిక ఆత్మకూరు బస్టాండ్ నుంచి కోవూరులోని జాతీయ రహదారి వరకు రెండు లైన్ల రోడ్ల విస్తరణకు 67 కోట్ల మేర నిధులు మంజూరు కావడం జరిగింది. ఈ మేరకు దీనికి సంబంధించి టెండర్ దశ కూడా పూర్తికావడంతో పనులు పొందిన కాంట్రాక్టర్ పనులు చేసేందుకు ముందుకు రాగా.. రోడ్డుకిరువైపులా ప్రభుత్వ స్థలం ఆక్రమించుకున్న వారు కొంతమంది కోర్టుకు వెళ్లారు. కోర్టు వీరిని ఇళ్ల నిర్మాణానికి సంబంధించి నిధులు ఇవ్వాలని సూచించడంతో ఆక్రమణల తొలగింపుకు మార్గం సుగమమైంది. ఈ మేరకు పనులు పొందిన కాంట్రాక్టర్ యుద్ధప్రాతిపదికన ఆక్రమణలు తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే జిల్లాకే ఈ రోడునడ ఒక మణిహారంగా ఉంటుందని మేధావులు పేర్కొంటున్నారు.

## యానాదులకు సీఎం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి



**నెల్లూరుటౌన్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి యానాదులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని యానాది మహానాడు జాతీయ అధ్యక్షులు మెలికా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. నెల్లూరులోని వెన్నెకలంటి రాఘవయ్య భవన్‌లో యానాది మహానాడు నెల్లూరు జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూతూ ప్రభుత్వాలు ఎన్ని మారినప్పటికీ యానాదుల జీవితాల్లో ఎలాంటి మార్పు లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల ముందు జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రలో తాను అధికారంలోకి వచ్చిన వెంటనే యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు ఒక ఎమ్మెల్సీ, 3 లక్షల వరకు బ్యాంక్‌తో సంబంధం లేని రుణాలను ఇస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అయితే జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నాలుగేళ్ళు పూర్తయినప్పటికీ ఇంతవరకు ఇచ్చిన హామీలను ఏమాత్రం నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో యానాదులకు 3 ఎమ్మెల్సీలు, యానాది కార్పొరేషన్, మంత్రి పదవి ఇచ్చే పార్టీలకే తమ పూర్తి స్థాయి మద్ధతిస్తామన్నారు. అనంతరం నెల్లూరు జిల్లా నుండి యానాది మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఏకుల సుధీర్ణమి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెన్నెలకంటి రాఘవయ్య సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమరగిరి మహేంద్ర, నూతనపాటి జయలక్ష్మి, ఇండ్ల రవి, మాణిక్యాలరావు, కోనేటి ప్రమీల, అనురాధ, కొమరగిరి శీనయ్య, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుని కలిసిన మాలేపాటి



**కావలి, ఆగస్టు 6 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ఆదివారం నెల్లూరులోని కస్తూరి దేవి గార్డెన్స్‌లో కావలి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.